పెద్దకథ

# ఇలా జరుగుతుందనుకోలేదు

రమణి

"సుబ్బారావు చచ్చిపోయాడట..!"

"పాపం...!"

'ఎంత వినయవిధేయతలతో ఉండేవాడు?"

"అంత శ్రద్ధగా చదివే పిల్లాడ్ని నా అనుభవంలో ఇల్లా చూళ్లేదు.."

"ఎంత మంచి పిల్లాడు?"


"ఒకరి జోలికి పోయేవాడు కాదు.. అతని మీద ఎవరూ పితూరీలు చెప్పినట్టు కూడా కనిపించదు. కుర్రాళ్లందరితోను కలిసికట్టుగా వుండేవాడు. ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ సరదాగా తిరిగేవాడు.."

"అతను లేకపోయినా.. మన మనస్సుల్లో నుంచి అతని ముద్ర చెరిగిపోయేదికాదు."

"మన పాఠశాల దురదృష్టవశాత్తూ ఒక తెలివైన కుర్రాడికి దూరమైపోయింది."

పిల్లలందరూ సమావేశమైన 'ప్రార్థన' సమావేశ సమయంలో ఉపాధ్యాయులందరూ సుబ్బారావు పైన గల వారి వారి అభిప్రాయాలని సెలవిచ్చారు.

ఆరోజు సెలవివ్వలేదుగాని, రెండు పీరియడ్లు కేన్సలవుతూ పాఠశాల కార్యక్రమం మొదలైంది.



సుబ్బారావు క్లాసు వాళ్లకి తప్ప, తతిమ్మా క్లాసు వాళ్లకే అతని గురించి తెలియదు! టీచర్ల సానుభూతి సంతాప విశేషాలతో మొత్తం స్కూల్లో పిల్లలందరికీ సుబ్బారావంటే ఎవరో, అతనెంత తెలివైనవాడో, ఎంత మంచివాడో అర్థమయింది!

మామూలుగానే సుబ్బారావు చచ్చిపోయాడని పిల్లలకి తెలిస్తే అంత బాధ పడేవారు కాదేమో! ప్రత్యేకంగా అతన్ని గురించి గౌరవనీయులైన ఉపాధ్యాయులంతా పొగడ్డంతో పిల్లలందరిలోనూ సుబ్బారావును పోగొట్టుకున్న లోటు తెలియవచ్చింది. అతన్ని కనీసం కంటితో చూడని వాళ్లు కూడా ఎంతో దిగులుపడి పోయారు.

సుబ్బారావు—రాజా క్లాసులో వాడుకాదు. అయినా, అతని గురించి తెలియకపోలేదు.

టీచర్లందరూ అతన్ని గురించి అంతగా పొగిడేస్తుంటే రాజాకు చాలా ఆశ్చర్య మనిపించింది.

సుబ్బారావు మాస్టర్లంతా చెప్పినంతటి తెలివైన వాడుకాదు. ఒకటి, రెండుసార్లు అల్లరి చెయ్యగా దండించినట్లు కూడా లీలగా జ్ఞాపకం వచ్చింది రాజాకు.

రాజా, సుబ్బారావు గురించి ఆలోచిస్తున్నపుడు అనుకోకుండా అతని పెదాలు నవ్వుతో విచ్చుకొన్నాయి.

అంతలోనే ఒక విధమైన వైరాగ్యం అతన్నావహించింది.

'చావు చాలా దొడ్డది..' అనుకున్నాడు లోలోన.

'బ్రతికున్నప్పటి కంటే చచ్చిపోయినప్పుడే అతని గుణగణాలు వెలికి వస్తాయి—'అనుకున్నాడు.

చచ్చిపోయిన మనిషి గురించి చెప్పుకునే మంచిలో చాలా ఆనంద ముంటుంది!

ఆ అనుభూతిని తను కూడా ఆనందించగల్గితే?

చచ్చిపోకుండా అలాటి సానుభూతి లభించదు. చచ్చిపోతే ఆ అనుభూతి ఆనందించడం జరగదు. ఎలా??

చేతిలో సిగరెట్టు చివరి కంటా కాలి వేళ్లని ముద్దు పెట్టుకోవడమూ—సచ్చిదానందం మాస్టారు ఉస్సురుమంటూ రాజా ఎదురుగా కూర్చోవడమూ ఒకేసారి జరిగాయి.

సచ్చిదానందం చాలా విచిత్రమైన మనిషి. ఎంత గడ్డు లెక్కలయినా అతనికి కరతలామలకం. ఇంగ్లీషులో పారంగతుడు. తెలుగులో దిట్ట. ఈ మూడూ అతనిలో ఎలా ఇమిడాయో— ఆచార వ్యవహారాలూ అంతే!

ఆయన హోటల్లో భోజనం చెయ్యడు. సొంతంగా మడి కట్టుకుని వండుకుంటేనే గాని 'అన్నం' అనే పదార్థాన్ని ముట్టడు. హోటల్లో ఇడ్లీల దగ్గర్నుంచి అన్ని చిరుతిళ్లనీ ఆరగించేస్తుంటాడు. ఇడ్లీ 'వరి' బియ్యంతో తయారు కాలా? దాన్ని మాత్రం మడితో వండారా హోటల్‌వాళ్లు? అని అడగ్గల శక్తి రాజుకు వుండేదికాదు. సచ్చిదానందంపై రాజా కుండే పూజ్యభావం అలాంటిది.

సచ్చిదానందం, రోజూ గాయత్రీ జపం చేస్తుండేవాడు. ఏ ఆడవాళ్లూ నోయని నోములూ, చెయ్యని వ్రతాలు చేస్తుండేవాడు. సెలవులు ప్రత్యేకంగా వాటి కోసం వాడుకుంటూంటాడు.

సుమారు నలభైయేళ్లున్నా కుర్రాళ్లలో కుర్రాడుగా—పెద్దాళ్లలో పెద్దోడుగా కలిసిపోతూ వుంటాడు. అయితే పాతికేళ్లయినా నిండని రాజా అతన్ని భక్తి భావంతోనూ— గౌరవభావంతోనూ చూస్తుంటాడు.

సచ్చిదానందం రాజా కెదురుగా కూర్చుంటూ...

"నాకు చచ్చిపోవాలని వుందోయ్....."అన్నాడు.

రాజా అదిరిపడ్డాడు. ఆ ఆలోచన తనకి ఒక్కడికే వచ్చింది అనుకుంటున్నాడింతవరకూ. సచ్చిదానందానికి కూడా వచ్చిందంటే పెద్ద విశేషమే.....!

"ఏమిటలా అంటున్నారు!"

"కాదు మరీ... చచ్చి పోయిన తర్వాత ఆ మనిషి గురించి చెప్పుకునే మాటలున్నాయ్ చూశావూ... అవి భలే థ్రిల్లింగ్‌గా వుంటాయ్....ఏమంటావ్?"

"నేనూ అదే ఆలోచిస్తున్నాను."

"చంపావ్..... పో ...మనిద్దరికీ ఒకేసారి ఒకే అయిడియా రావడం విచిత్రంగా లేదూ...."

"ఒకేసారి రావడంలో విచిత్రం లేదు. ఎందుకంటావా? సుబ్బారావు గురించి మనం ఇప్పుడే విన్నాం అతని గుణగణాలు మనకు తెలును. అతను పోయిన తర్వాత అతన్ని ఎరిగున్న మనమే ఎంతగా సానుభూతి చూపించేమో మనకి తెలును. అటువంటప్పుడు ఆ గొప్పతనం మనం కూడా అనుభవించగల్గితే ఎంత బాగుంటుందీ! అని జీవితం బోరవిపించిన ప్రతివాడికీ అనిపిస్తుంది. ఇదొక రకమైన 'మరణ వైరాగ్యం' అయితే మనిద్దరికీ ఒకే అయిడియా రావడంలో ఏదో విశేషం తప్పక వుండి వుంటుంది."

"అదేగా నేను అనేది."

"మీకేమండి...... అన్ని అనుభవాలు రుచి చూస్తున్నవారు. అందులో ఆనందాన్ని చవిగొంటున్నవారు. కాలుమీద కాలేసుకు కూర్చుంటే మీ భవిష్యత్తు బంగారపుబండిలా పరిగెత్తుకు పోతుంది. మీకిలాంటి కోరిక కల్గడం విచిత్రంగానే వుంది."

"నాకు ఈ కోరిక కల్గడంలో విచిత్రం లేదు. అన్నీ రుచి చూసాను గనుక జీవితమంటే ఏమిటో నాకు అర్థమైపోయింది. ఇకముందు కూడా ఇదే జీవితం గడపాలి. అందులో కొత్తదనముండదు. రాత్రి పగలూ ఎలా వస్తూ పోతూ వుంటాయో నాకార్యక్రమమూ అంతే. నీకింకా బోల్డంత భవిష్యత్తు వుంది. నువ్వింకా బోల్డన్ని అనుభవించాలి...అప్పుడే ఇంత వైరాగ్యమా? నువ్వు చెప్పు. నీకాబుద్ధి ఎందుకు పుట్టింది?"

"నా వెనకాల— నే పోయినా నాకోసం బాధపడే వాళ్లు లేరు గనుక......"

'అటువంటప్పుడు జీవితాన్ని ఇంకా బాగా ఎంజాయ్ చెయొచ్చు. కష్టమొచ్చినా, సుఖమొచ్చినా నీదే.....! నీకు నువ్వుగా అన్నీ అనుభవించడంలో మజా వుంటుంది."

"ఒంటరితనంలో వుండే బాధ మీకు తెలియదు మాస్టారూ........."

"నాకు తెలుసు......."

"ఎలా?"

"నేనిప్పుడు ఒంటరివాడ్నే......!"

అదిరి పడ్డాడు రాజా.

"మరి మీభార్యా......పిల్లలూ......?"

"అంతా వున్నారు. కాని, నాదగ్గరకాదు. వాళ్ల స్వగ్రామంలో."

రాజాను ఈవిషయం మరీ ఆశ్చర్యపరచింది. రాజా చాలా కాలంనుంచి ఆ స్కూల్లో పని చేస్తున్నాడు. సచ్చిదానందం కొత్తగా వచ్చాడు. వ్యక్తిగత విషయాలు ఇంతవరకూ చర్చించుకోలేదు.

"అవును రాజా...! పైకి కనిపించేంతటి ఆనందమయ జీవితం కాదు నాది. నేను ఒకవిధమైన క్రమశిక్షణ పాటిస్తాను. నువ్వు గ్రహించే వుంటావు. అది ఒకడికి గిట్టక పోవచ్చు. అంతమాత్రం చేత వాటిని నేను మార్చుకోను. ఒకళ్లు బాధ పడతారేమోనని నన్ను బాధపెట్టుకునే మొహమాటానికి పోను. ఇది నీకు కొత్తగా చెప్పక్కర్లేదు. ప్రస్తావనకిది అవసరం. అందుకే చెబుతున్నాను. నేను ఆధునిక ప్రపంచంలో నివసిస్తున్నాను. అంతమాత్రంచేత పూర్వాచారలని విడిచిపెట్టుకోవాలని లేదు కదా..నాజప తపాలు మౌన వ్రతాలు నాభార్యకి విసుగు పుట్టించాయి. ఆమె నాతో తెగతెంపులు చేసుకొంటానని నోటితో చెప్పలేక పుట్టింటిలోనే జీవితం వెళ్లబోస్తోంది. మాఅబ్బాయిని చూడాలని ఉన్నప్పుడు ఆవూరు వెళ్తాను. అంతే. నాకూ వాళ్లకీ సంబంధం....! ఇప్పుడు చెప్పు..... నాజీవితమంటే ఏమిటో....? నరకం కాదంటావా......? ఈ నరకంనించి తప్పుకోవాలనిపించదూ?"

అంతా విన్న రాజా నిట్టూర్చాడు. "గుండెల్లో కార్చిచ్చు రేగుతున్నా— మీముఖంలో ప్రసన్నతకి భంగం కలగదు మాస్టారు...... మిమ్మల్ని అభినందించాలి. మీలో దైవత్వం లేకపోలేదు.మీపూజలు

ర్థా కావడం లేదు........."

"నన్ను తర్వాత పొగుడుదువుగాని.. ముందు చావు ప్రయత్నాలు చూడు....."

రాజా అతన్ని చూసి నవ్వాడు.

"నేను నవ్వుతాలకంటం లేదు.....డాప్ సీరియస్ తెలుసా?:...."

"అయివుండొచ్చు. కాని, మీ విచిత్రమైన కోరిక నాముందు చెప్పడంతో అర్థం లేదు."

"బాగుందోయ్....నీముందు చెప్పలేకపోతే ఎవరి ముందు చెప్పమంటావ్...అనక పోలీసోళ్ళంటారు. చెప్పొద్దూ మరి....వాళ్ళంటే నాకు భయమే మరి"

"అంతగా భయపడుతూ అలాంటి యోచన చెయ్యడం మంచిదికాదు. సరే....ఈచావుప్రయత్నం కట్టిపెట్టెయ్యండి. మరో విషయం మీదికి టాపిక్ మార్చండి."

"రాధ టాపిక్ మీదికెళ్ళమంటావా ?" అన్నాడు సచ్చిదానందం నోరగా చూస్తూ.

"వద్దు, వద్దు... మీకు పుణ్యముంటుంది"..

"సరే.. అయితే...."

అంటూ కాస్సేపు ఆగాడు సచ్చిదానందం. మౌనాన్ని చీలుస్తూ—

"నాకో ఆలోచన తడుతోందోయ్!" అన్నాడు.

"ఏమిటది? అన్నట్లు చూసాడు రాజు.

రూమంతా పరిశీలించి ఎవ్వరూ లేరని నిర్ధారణ చేసుకున్న తర్వాత—

"నాకు ఉద్యోగం చేయాలని లేదు. నీకు ముందే చెప్పానుగా.......? ఎప్పుడో ఒకప్పుడు రిజైన్ చేసేస్తాను. అది ఎంత త్వరలో నెరవేరితే అంత మనశ్శాంతి........"

"అయితే ఇవాళే సబ్‌మిట్ చేస్తానంటారా......"

"కాదు..... ముందు నాకో విషయం చెప్పు. నాకు స్కూల్లో ఎలాంటి గౌరవముందంటావ్?"

# ఇలా జరుగుతుం...

"చాలా— స్కూలంతా మీకూడా తిరిగి వుండ లేదు కనుక— మిమ్మల్ని గురించి బయటి వాళ్ళకి తెలిసింది చాలా తక్కువ. మీరంటే చాలా భక్తి గౌరవాలు!"

"నిన్ను మెచ్చుకుంటున్నా.... మొహమాటం లేకుండా చెప్పావ్......" మరినన్ను గురించి తెలిసిన నీకు—నామీద గౌరవభావం తగ్గిపోయివుండాలే...."

"లేదు....."

"ఏం.....?"

"నేను సమాధానం చెప్పలేను......"

"సరే నేనంటే అందరికీ భక్తి, గౌరవం ఉన్నాయంటావ్......?"

"అవును."

"స్కూలు కమిటీలో పరపతి వుంది. పిల్లందరికీ పూజ్య భావముంది. స్నేహితుల్లో మంచిపేరుంది అవునా?"

"అవును......"

"సుబ్బారావు ఆఫ్ రాల్ ఒక స్టూడెంటు. అతి సాధారణమైన విద్యార్థి. వాడుపోతే ఎంతగొప్ప సానుభూతి.......?"

"అది నిజం....."

"రెండు పీరియడ్లు సెలవు కూడా...."

"కనీస ధర్మం......"

"మరి అటువంటప్పుడు ఇంతమంచిపేరున్న నేను ఒక్కసారిగా చచ్చిపోతే ఎంతబాగుంటుంది?"

రాజు సమాధాన మివ్వలేదు.

"అందులోను సామాన్యమైన చావుకాదు....ఆత్మహత్య......."

రాజు అస్వస్థతగా కదిలాడు.

"ఆత్మహత్య..... ఆత్మహత్య....." అని గొణుక్కున్నాడు లోలోపల.

"ఏం....? అలా అబ్బుర పడతావ్.... నమ్మకం కలగడంలేదా.....? పోనీ మామూలు చావే అనుకో... అప్పుడు........?"

"నా కిప్పుడు మనసేం బాగోలేదు మాస్టారూ..... తర్వాత మాట్లాడుకుందాం. ఇప్పటికీ టాపిక్ కట్టిపెట్టేయండి......."

"పుణ్యకాలం ఆటే లేదు...... కట్టిపెట్టేస్తే ఎలా......? నువ్వు లేవకు. అలాగే కూర్చో. చెప్పేది సరిగ్గా విను. విన్నాటే ఖంగారు పెట దల్చుకోలేదు. అందుకే ఆత్మహత్య కాన్సిల్ చేసుకుంటున్నా.... మామూలు చావు. చాలా సాధారణమైన చావు. నేను రెండురోజులు సెలవుపెట్టి ఏదో ఒకవూరు వెళ్తాను. అప్పుడు నీకో టెలిగ్రాం వస్తుంది. అందులో నా మరణవార్త వుంటుంది. నువ్వు ఆ విషయం అందరికీ చెబుతావ్...... నాకు రిజిగ్నేషన్‌తో పని వుండదు. నా మరణవార్త విన్న స్నేహ బృందం సానుభూతి ఎలాగో ఒకలాగ వింటాను. ఆ ఏర్పాటు నేను చూసుకుంటాను. తర్వాత జీవితాన్ని అంతా హాయిగా హ్యాపీ క్షేమంతో గడిపేస్తాను... అయిడియా ఎలావుంది!"

"బాగానే వుంది కాని...... హ్యాపీ క్షేమంతో మీరు చూడ్డానికి సినిమా లుండవు." అన్నాడురాజా. అతని మాటలకు తేలిగ్గా నవ్వి—

"నువ్వు సీరియస్‌గా తీసుకోవడం లేదు .... నేను చేస్తాను..... ఎప్పటికైనా చేసి తీరుతాను....అప్పుడు నువ్వే అనుకుంటావు గాక సచ్చిదానందం మాటల్లో ఎంత నిజముందని....."

"రాజుకీసారి నిజంగానే నవ్వొచ్చింది."

"మాస్టారూ.... మిమ్మల్ని అర్థం చేసుకోవడం చాలా కష్టం..... నావల్లకాదు బాబూ" అన్నాడు.

"తర్వాత బాగా అర్థం చేసుకుందువుగానిలే.... ముందు నాకు సమాధానం చెప్పు.... నీకూ కూడా అలా చేయాలని లేదూ.......?"

"లేదు.... ఎప్పటికీ లేదు..... మీ మాటలు విన్న తర్వాత చావంటే భయంగా వుంది.... ఇంకెప్పుడూ చావుమాట మీముందు ఎత్తకూడదనుకుంటున్నాను!"

"కాని నేను చచ్చిపోతానోయ్.... నువ్వు నమ్మవా .......? ఇది నిజం....."

రాజా చెవులు మూసుకున్నాడు.

"నేనిక వినదల్చుకోలేదు మాస్టారూ.... ఇంక నన్ను విడిచి పెట్టండి....."


అంతలో గంట మోగింది.

"క్లాసులేదా....?" సచ్చిదానందం లేస్తూ రాజాని అడిగాడు.

"లేదు..... ఈరెండు పీరియడ్లు లీజర్....."

"సరే..... వస్తా....."


అంటూ సంచీ చేతో పట్టుకుని క్లాసుకువెళ్ళిపోయాడతను.



పండిత డి. గోపాలాచార్యులవారి
అరుణ
స్త్రీల
ఆరోగ్య సౌభాగ్యానికి
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
100, జీ.ఎస్. రోడ్, మదరాసు-17.



వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



రు. 320/- విలువగల ప్రపంచ ప్రఖ్యాతిగల 'ఎస్కార్ట్' 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ నెలకు రు. 10/- వంతున వాయిదాలపై చెల్లించి పొందండి. వివరములకు వ్రాయండి.

JAPAN AGENCIES, (APWM-10)
Post Box 1194, Delhi-6.



ఆపరేషన్ లేకుండా!

స్త్రీ సంజీవి నెం. 1
సంతాన పరిమితికి

సంతాన పరిమితి సులభము, సాధ్యము. ఈ ఔషధం మన మహా ఋషులెనాడో విన రించిన మూలికా యోగములలో నేడత్యవసరము, అతి ముఖ్యమునైన మహాయోగము. ఆరోగ్యభంగ మేమాత్రం లేదు. ఔషధ సేవ 3 రోజులు మాత్రం. పత్యం లేదు. సంతానం కలుగదు. 10 సంవత్సరముల నుండి, వైద్య సోదర, సోదరీమణులచే ప్రస్తుతింపబడుచున్న దివ్యౌషధం.

వెల: రు. 10-00 పోస్టేజి ప్యాకింగ్ అదనం.

శ్రీనాగార్జున మూలికా కుటీరం,
రైల్వే స్టేషన్ వద్ద,
రామాలయం వీధి, తెనాలి-2.


## ఇలా జరుగుతుంది...

కనుమరుగయ్యే వరకు సచ్చిదానందాన్నే చూస్తూ కూర్చున్నాడు రాజా.

'నిజంగా చాలా విచిత్రమైన మనిషి' అనుకున్నాడు మరోకసారి.

"సనాతన ధర్మాన్ని విడనాడకుండా ఆధునిక ప్రపంచంలో ఆనందాన్ని అనుభవించాలని కోరుకునేవారు చాలా కొద్దిమంది. ఆ కొద్దిమందిలో సచ్చిదానందం ఒకడు...." అనుకున్నాడు.

"రంధ్రాలున్న హాకోబా బ్లవుజు వేసుకున్న ఆడవాళ్లను చూస్తే నాకు ఏమని తోస్తుందో తెలుసా? పిన్నుతో ఆ రంధ్రాలను పొడవా-ని......!"

ఒకసారి సచ్చిదానందం అన్న మాటలు ఎందుకో రాజా మనసులో మెదిలాయి.

రాజా పెదవులమీద చిరునవ్వు తొణికిసలాడింది.

"ఎందుకో ఒంటరిగా కూర్చుని నవ్వుకుంటున్నారు. మాక్కూడా కొంచెం పంచి పెట కూడదూ ...... మేమూ నవ్వుతాం......"

సా ఫ్రరూంలో అడుగెడుతున్న రాధ రాజును గమనిస్తూ అంది....

"సచ్చిదానందంగార్ని తలుచుకుంటే నవ్వొచ్చింది" అన్నాడు రాజా.

"ఆయన అంత నవ్వొచ్చే మనిషా?"

"అవును....."

"ఆయన గురించి ఏదన్నా ఒక విషయం చెప్పండి ఎంత నవ్వొస్తుందో నేనూ చూస్తాను...."

అంది రాధ సచ్చిదానందం ఖాళీచేసిన కుర్చీలో కూర్చోబోయి—మానేసి, టేబుల్ మీద మోచేయాని రాజా కళ్లల్లోకి చూస్తూ.

ఆమె గుండ్రని బుగ్గలు నవ్వుతున్నాయి. చిన్న ముక్కు నవ్వుతున్నది. విశాలమైన కళ్లు నవ్వుతున్నాయి. నొసటిమీద అలల్లాడుతున్న ముంగురులు కూడా నవ్వుతున్నాయి.

అంత అందంగా నవ్వుతున్న ముఖాన్ని చూసి రాజా సీరియస్‌గా ముఖం పెటాడు. అతని ముఖం, రాధ ముఖంలో కవళికల్ని ఇట్టే మార్చెయ్యగలిగింది.

"సచ్చిదానందం గార్ని నగుబాటు చేయడానికే పనికట్టు క్కూర్చున్నానని మీరనుకుంటూంటే...క్షమించండి......" అన్నాడు సీరియస్‌గానే.

రాధ బిక్కచచ్చిపోయింది.

"సారీ నేను అలా అనుకోలేదు.... క్షమించండి.."

దిగులుపడి కుర్చీలో కూలపడింది రాధ.

తర్వాత కొద్ది క్షణాలవరకు ఎవరూ మాట్లాడలేదు.

రాజా రాధని గమనిస్తూనే వున్నాడు.

ఆమె పర్సులో నుంచి రుమాలు తీసింది. ముక్కు దగ్గర పెటుకుంది.

రాజాకు అర్థమైపోయింది.

"నేనేమన్నానని అంతగా బాధపడిపోవాలి.......?"

అంటూ కుర్చీ వెనక్కు జరిపి—లేవబోయాడు.

"ప్లీజ్ మాస్టారూ..... మీరు వెళ్లొద్దు. కూర్చోండి, మీరు వెళ్లిపొమ్మంటే నేనే వెళ్లిపోతాను. కానీ, వెళ్లమనేదాకా వెళ్లను."

ముక్కు ఎగబీలుస్తూనే నవ్వేసింది.

'ఏమిటీ రాధ? అంతలోనే ఏడుస్తుంది. అంతలోనే నవ్వేస్తుంది.' అనుకున్నాడు రాజా.

"ఇవ్వాళ శుక్రవారం కదూ...? ఈ రెండు పీరియడ్లు లీజర్ కదా......?"

"అవును....." అన్నాడు మామూలుగా.

అంతలోనే అతనికో అనుమానం వచ్చింది. 'ఫలానా పీరియడు లీజరని ఈ అమ్మాయికి ఎలా తెలుసు? ఎందుకు తెలియాలి?' అని ప్రశ్నించుకున్నాడు.

"మీరేం ఆలోచించుకుంటున్నారో నాకు తెలుసు" అంది తనకుతానుగా.

"ఏమాలోచించుకుంటున్నాను?"

"మీ లీజరు పీరియడ్లు నాకెలా తెలుసా? అని... అవునా?"

రాజా మాట్లాడలేదు. సమ్మోహనంగా నవ్వుతున్న ఆమె కళ్లల్లోకే చూస్తూ కూర్చున్నాడు.

"మీకు సోమవారం అయిదో పీరియడు లీజరు. నాకూ అంతే........"

—మంగళవారం ఏడెనిమిది పీరియడ్లు...నాకూ మీకూ లీజరే...... బుధవారం మొదటి...."

"ఆపాపు....." అన్నాడు రాజా కొంచెం గట్టిగానే.

రాధ ఆపేసింది. తల భూమిలోకంటా దించేసింది. దించేసి అంది.

"తెలుసుకోవడం తప్పయితే మన్నించండి....."

ఈ పిల్ల మళ్లీ ఏడ్చేసేలా వుంది—అనుకుని,

"ఆ ...... ఆ......ఆపని మాత్రం చెయ్యకు..."

అన్నాడు రుమాలు ఆమె ముక్కు దగ్గర పెటుకోవడాన్ని చూసి.

అంతలో అక్కడికొక అమ్మాయి వచ్చింది.

"టీచర్..... హెడ్‌మాస్టారు పిలుస్తున్నారు..."

అంది రాధ నుద్దేశించి.

"ఈయన హొకరు..... కాస్సేపు తీరిగ్గా కూర్చోనివ్వడు.... ఆ పని చూడు ...... ఈ పని చూడు..... అంటూ చంపుకు తినేస్తుంటాడు. అందుకే చదువుకున్న స్కూల్లోనే పని చెయ్యకూడదు .... ఇప్పుడే వస్తానుండండి మాస్టారూ....." అంటూ గబగబా పరుగెటింది.

రాధ ప్రవర్తన రాజాను ఎందుకో తియ్యగా బాధించింది.

(ముగింపు పై వారం)

పెద్దకథ

# ఇలా జరుగుతుందనుకోలేదు

## రమణి

(గత సంచిక తరువాయి)

రాధ అదే స్కూల్లో చదువుకుంది. కాలేజి చదువు పూర్తయ్యాక, పెళ్ళయ్యే వరకు కాలక్షేపం కోసం స్కూల్లో పని చేస్తున్నది.

ఆమెకి రాజా అంటే ప్రత్యేకమైన అభిమాన ముంది. రాజా ఆ యదార్థాన్ని గమనించకపోలేదు. కాని, ఆ ఇష్టయత తీవ్రం కాకూడదని తప్పించుకు తిరుగుతున్నాడు.

"అబ్బబ్బా... ఏం కుర్రాడండీ... ఏం కుర్రాడు. అప్పుడే అనుకున్నాను... అలాటి కుర్రాడు భూమ్మీద ఉండదగ్గవాడు కాదని..."

తెలుగు మాస్టారు సుబ్బరామయ్య— పోయిన సుబ్బారావుని అతిశయోక్తి అలంకారంతో మెచ్చుకొంటూ స్టాఫ్ రూంలోకి ప్రవేశించారు.

రాజా ఆలోచనలు రాధ మీద నుంచి సుబ్బరామయ్య అలంకారం మీదికి, దాని మీద నించి సుబ్బారావు మీదికి—ఆతర్వాత మళ్ళీ చావు మీదకి మరలి మొదటికొచ్చింది.

సాధారణంగా చావంటే అందరూ భయపడతారు. ఈ భయం ఎందుకు కల్గుతుందో రాజాకు మాత్రం అర్థంకాదు!

రాజా చావు కన్న ఈ భూమ్మీద పుట్టుక అంటె భయపడుతూ వుంటాడు. ఫలానా వారికి అమ్మాయి, లేక అబ్బాయి అని విన్న తర్వాత ఆ పుట్టిన బిడ్డ నూరేళ్ళ జీవితము అతని కళ్లల్లో మెదుల్తుంది. అందులో సుఖం కన్నా, దుఃఖమే ఎక్కువగా అతనికి కనిపిస్తుంది. అందుచేత, ఆ బిడ్డకి వెంటనే మనసారా సానుభూతి చూపిస్తాడు!

చావంటే అతని మతంలో ఒక గొప్ప భాగ్యం. చాలామంది అనుకున్నట్టుగానే ఎంతో పుణ్యం చేసుకుంటే చావు తొందరగా వస్తుంది అని అతనూ అనుకుంటూ వుంటాడు. అతని దృష్టిలో చచ్చిపోయిన వాళ్ళంతా దేవుళ్ళు. అందుకే శవానికి నమస్కరిస్తాడు. స్మశానాలకి శిరస్సు వంచుతాడు!

'అంత చిన్నతనంలో మరీ అంత వైరాగ్యం పనికి రాదోయ్'— అంటాడు సచ్చిదానందం.

'అవును పనికిరాదని నాకూ తెలుసు. కాని, ఇది వైరాగ్యమంటారా? కాదు.. నిత్యమైన సత్యం. దాన్ని విడమరిచి చెప్పలేను నేను. మాటలు దొరకడం లేదు. భావం మాటల్లో ఇమడడంలేదు. నాలో పుట్టిన భావాన్నే చెప్పలేని అశక్తుణ్ణి. అందుచేత నా నోటి నుంచి వచ్చిన మాటల్ని ఎగతాళి పట్టిస్తుంటారు మీరు...'

అనేవాడు రాజా.

సచ్చిదానందం కళ్ళు పెద్దవి చేసి, నొసలు చిట్లించి, నోరు ఒక ప్రక్కకి తోసి—

"నీకు చాలా మంచి భవిష్యత్తు వుందోయ్.." అంటూండేవాడు.

సచ్చిదానందం వచ్చి భుజం మీద చేయి వేసినప్పుడు గాని ఇంటర్‌వెల్ అయిందని తెలియలేదు రాజాకు.

"రా, హోటల్‌కి పోదాం..."

అన్నాడు తాను దారితీస్తూ సచ్చిదానందం.

హోటల్లో ఒకమూల ఎవరూ లేనిచోట చూసుకుని కూర్చున్నారిద్దరూ.

"నాకు చచ్చిపోవాలనుందోయ్..."

అన్నాడు సచ్చిదానందం. సర్వర్‌కి ఇడ్లీకి ఆర్డరిచ్చిన తర్వాత రాజుతో మళ్ళీ,

'అది ఇందాకనే చెప్పారు. దానికి నా అభిప్రాయాన్ని కూడా వెల్లడించాననుకుంటా.."

"అవుననుకో, కాని... మనం సమగ్రంగా చర్చించుకోలేదు..."

"అయితే ఇప్పుడు చెప్పండి.. మీరెందుకు చచ్చిపోవాలనుకుంటున్నారు?"

"చచ్చిపోవడం కోసం..."

అంటూ నవ్వాడు సచ్చిదానందం.

"నవ్వులాటకా....?"

"కాదు నిజంగానే..."

"ఎందుకు?"

"బరువు మొయ్యలేక...!"

"కాంపోజిషన్ పుస్తకాలిదా....!"

"అవును... దేవుడిచ్చిన ఇంపోజిషన్ భరించలేక..."

"కాని... నాకు చావాలని లేదు.."

"ఉండదు. నాకు తెలుసు. నీకింకా బోలెడంత ఉజ్జ్వల భవిష్యత్తు కాచుకు కూర్చుంది."

"నన్ను పూర్తిగా చెప్పనివ్వడం లేదు మీరు. నాకు చావాలని లేదు. కాని, ఆ చావు తర్వాత ప్రజలు ఏమనుకుంటారో వినాలని వుంది.."

"అవును అందరికీ అలానే వుంటుంది. కాని, అది నెరవేరే కోరిక కాదు.."

"అవును నాకూ తెలుసు.."

"నీకో సత్యం చెప్పనా రాజా...?"

"చెప్పండి..."

"ఏమీలేదు.., ఇది మన్నిద్దరికీ సంబంధించిన నిజం సత్యం...!"

"చెప్పండి..." అన్నాడు నవ్వుతూ రాజా.

"నీ కోరిక నాది.. నా కోరిక నీది.. అవునా..?"

రాజుకు అర్థం కాకపోలేదు. అయినా, ఆయన చేత వివరం చెప్పించాలనుకున్నాడు.

"నాకు అర్థం కాలేదు.."

రాజా కళ్ళల్లోకి తీక్షణంగా చూశాడు సచ్చిదానందం.

"నాకు నిజంగా చచ్చిపోవాలనే వుంది. నీకు చావు తర్వాత థ్రిల్‌ని ఎంజాయ్ చేయాలని వుంది. అవునా? నేను అబద్ధం చెబుతున్నానంటావా?"

రాజా సమాధాన మివ్వలేదు.

సర్వర్ తెచ్చిన ఆవిర్లొచ్చే ఇడ్లీలు రాజాను సమాధాన మివ్వవలసిన అవసరం నుంచి తప్పించాయి.

"రాధ ఏమంటున్నది..?"

అన్నాడాయన. ఇడ్లీలు నోట్లో కరగబెడుతూ.

"ఏదో అంటుంది. నన్నూ అనమంటుంది. ఈ అర్థంలేని ప్రేమకి నేనెలా వంత పలికేది?"

"యువకుడివి. ప్రేమలో అర్థాలు నీకు తెలియవంటావా..? పుట్టినే రాధని ఆట పట్టిస్తున్నావ్.. అంతేనా..!" అన్నాడు సచ్చిదానందం ఓరగా చూస్తూ.

"మీరు చెప్పండి. రాధ నన్ను ప్రేమిస్తుందంటారా..?"

"నన్ను మాత్రం ప్రేమించడం లేదు."

"మాట మారుస్తున్నారు. చెప్పండి.. సమాధానం కావాలి..."

"చెప్పానుగా, నన్ను మాత్రం ప్రేమించడం లేదని.. లేకపోతే ఏమిటోయ్! అనవసర ప్రసంగమున్నావు. రాధ నిన్ను కాకపోతే ఎవర్ని ప్రేమిస్తుంది? ఇద్దరూ పెళ్ళి చేసుకోండి. జోడీ, బాగుంది.. నీకింక జీవితం బోరనేది కొట్టదు.."

"మరి.. స్థితిగతుల మాటేమిటి? కులంలోను, సంపదలోనూ, తూగని వాడినే!"

"రాధను చేసుకుంటే సంపద దానికదే వచ్చిపడుతుంది. ఇది ట్వంటీయత్ సెంచరీ మిస్టర్ రాజా.. ఇంకా కులగోత్రాలు ఏమిటి..? అన్నట్టు.. సుబ్బరామయ్య నీమీదేదో కక్ష గట్టినట్టు కనిపిస్తున్నాడోయ్.. రాధ నిన్ను ప్రేమించడం అతనికిష్టం లేనట్టుగా వుంది. ఒకరోజు రాధని మందలిస్తుంటే నేను చూసాను. రాధ ఎదురు తిరిగిందతనికి.."

"అయితే చాలావరకు వచ్చిందన్నమాట..! మరి ఈ విషయం నాకింతవరకు చెప్పలేదేం మాష్టారు.. సుబ్బరామయ్య కెందుకు కక్ష?"

"అదే అర్థం కావడంలేదు. బహుశా రాధ స్వకులం మనిషిగా..అందుకే అయి వుంటుంది. ఈర్ష్య.."

"మీరూ చెప్పండి. మీరూ రాధ కులమేగా? మీకటువంటి ఈర్ష్య ఏమీ లేదా..?"

ఈ మాటకి బిగ్గరగా నవ్వాడు సచ్చిదానందం.

"అవునోయ్.. ఇన్ని రోజులు నుంచి నన్ను అర్థం చేసుకున్నది ఇంతే నన్నమాట..? నా భార్యే నయం నీ కంటే.. ఇంతవరకు నీకేవో భగవత్సిద్ధమైన తెలివితేట లున్నాయని భ్రమపడుతున్నాను. భలే వాడివే.."

రాజా తెల్లబోయాడు.

హోటల్లో నలుగురూ వాళ్ళని కేంద్రీకరించి చూసారు.

"నువ్వు నాలుగు విధాల చెడన్నారు. నిజమే.. ఇప్పుడు అందరి కళ్లు మన మీద పడ్డాయి.. కాఫీ తెమ్మను. పోదాం."

అన్నాడు సచ్చిదానందం తెలుసుకుని.

"అవును మాష్టారూ నా కళ్లు కూడా మీమీద పడ్డాయి."

అన్న రాధ కంఠం వినిపించింది.

రాజా గమ్మున వెనక్కి తిరిగి చూసాడు. అక్కడే వుంది రాధ.

"అదేమిటమ్మాయ్.. ఎప్పుడొచ్చావ్..? అంత దొంగచాటుగా కూర్చోవలసిన అవసరం ఏమొచ్చింది ?"

అన్నాడు సచ్చిదానందం ఆదర పూర్వకంగా.

"అవును మాష్టారూ.. అవసరం వచ్చింది గనకనే కూర్చున్నాను.."

అంటూ, తాను తీసుకున్న షర్బత్ గ్లాసుతో సహా వచ్చి వాళ్ల దగ్గిర కూర్చుంది రాధ.

"నేను వెళ్తా..." అని లేచాడు రాజా.

"అదేమిటోయ్... మేమూ వస్తున్నాం వుండు.." అన్నాడు సచ్చిదానందం.

"మీరు నెమ్మదిగారండి.. స్కూల్‌డే రోజు కోసం పిల్లలకి కొన్ని ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తానన్నాను. వాళ్లు నా కోసం కాచుకుని వుంటారు..."

"సరే వెళ్లనివ్వండి మాష్టారూ అంతగా యిష్టం లేనివారిని కూర్చోమని బలవంత పెట్టడ మెందుకు?" అంది రాధ నిష్ఠూరంగా.

రాజా ఆమె ముఖంలోకి అదోలా చూసాడు. 'వెళ్లండి పట్టినే అన్నా..' అన్నట్లు అంగీకారంగా చూసింది రాధ నవ్వుతూ.

రాజా బిల్లు చెల్లించి వెళ్లిపోయాడు.

* * *

ఆసాయంత్రం రాజాను ఎక్కడికీ వెళ్లొద్దు తన కోసం ఎదురు చూడమన్నాడు సచ్చిదానందం.

ఎలాగూ పనిలేదు గనక అతని కోసం చూస్తూ కూర్చున్నాడు.

దూరంగా సచ్చిదానందం వస్తూ కనిపించాడు. అతను రాధ కేదో సంజ్ఞ చేస్తున్నాడు. రాధ ఎటో వెళ్ళింది.

"సిగరెట్లు అంతగా కాల్చకోయ్..ఆరోగ్యం దెబ్బతింటుంది..."

అన్నాడు సచ్చిదానందం. రాజా కుర్చీ పక్కగా వున్న సిగరెట్టు పీకల్ని చూసి.

"తాగాలి మాష్టారూ తాగాలి.. ఇంకా తాగాలి. మీకు తెలుసా మాష్టారూ బాధలో ఎంత హాయి వుంటుందో?"

"నువ్వు ఈరకం మాటలికింక స్వస్తి చెప్పెయ్యాలి."

"ఏమవుతుంది తర్వాత..? నేనో మహారాజునై పోతున్నానా? చెప్పండి ముందే.."

"అవును. నిన్నో మహారాణి పెళ్లాడబోతోంది గనక, నువ్వు నిజంగానే మహారాజువై పోతున్నావ్."

"అది మీ ఆకలి.."

"కాదు.. పచ్చి నిజం. రాధ నన్ను మంచిరోజు చూసి ముహూర్తం పెట్టెయ్యమంది కూడా..?"



**1968—69 లో మీ అదృష్టము**

మీరు ఒక పోస్టు కార్డుమీద యే పుష్పము పేరువ్రైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోవు పన్నెండు నెలలో జరుగు



ముఖ్య సంఘటనల అనగా వ్యాపారంలో లాభ నష్టములు, నరీ సులో ప్రమోషన్‌లో ప్రయాణములు, పిల్ల జననం, వివాహం ముతో పాటు మరియు మీరు నష్టములు శాంతి చేసుకొను విధానములు రు. 1-25 లకే పంపెదము. పోస్టేజీలతోకలిపి మాచినత్రృప్తి చెందగలరు.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (MAP)
P. B. 86, JULLUNDUR CITY.

**తరచు మూత్రం విసర్జిస్తున్నారా!**

తరచుగా మూత్ర విసర్జన ఒక ప్రమాదకర మైన వ్యాధి. ఇది రోజు రోజుకు వ్యాధి గన్ను పెరిగి తన ప్రభావం చూపి, మృత్యుముఖానికి దారి చేస్తుంది.

ఈ వ్యాధిచే బాధపడువారు అధిక దాహము, ఆకలి, శరీరమంతా పోట్లు, శారీరక మానసిక కార్యములందు అశ్రద్ధ, దినదినమున క్షు బలహీనులగుట, దురదలు, చర్మ వ్యాధులు, శారీరక మాంద్యము, బలహీనమైన మూత్ర పిండములు, సరిగా లేని మూత్ర కోశము కలిగి వుందురు. ఈ వ్యాధిని అశ్రద్ధ చేసిన యెడల శీఘ్రపాతము, చూపుమాంద్యము, నిద్రలేకుండుట, అతిసారము, రాచ కురుపులు, శారీరక మానసిక బలహీనత, అలసట, నిస్త్రాణ, నరముల బలహీనత సంభవించును.

ఈ వ్యాధితో బాధపడువారు మాకు వ్రాయ గోరడమైనది: మేము "ఉచిత వైద్య సలహా" యిచ్చి, ఈ ప్రమాదకరమైన వ్యాధినుండి ఇన్‌జక్షనులు, ఉపవాసములు లేక కఠిన ఆహార నియమములు లేకుండా విముక్తి పొందుటకు సహాయపడెదము.

BARRYS REMEDIES
LABORATORIES (A.P.w.)
10, Welesley Square, Calcutta-19

# ఇలా జరుగుతుంది...

"రాధ ముహూర్తం పెట్టమనడానికి నాకూ సంబంధమేమిటి?"

"అంత తెలివిగా మాటాడకు మరి..! ఏమంటావ్..?"

"నేను రాధను చేసుకోలేను.."

"తప్పదు. లేకపోతే రాధ ఏ అఘాయిత్యమయినా చేసేస్తుంది. నా మాట విను రాజూ.."

"ఆమె తల్లిదండ్రులు..?"

"అదంతా నేను చూసుకుంటాను. నువ్వు ఊ.. అను.."

"అంటాను. కాని, ఒక షరతు. ఆమె తల్లిదండ్రులు అనుమతి లేకుండా దొంగచాటుగా మాత్రం రాధని పెళ్ళి చేసుకోలేను. ఇది నిశ్చయం.."

"నీ నిశ్చయం మారదా..?

"నన్ను బలవంతం చెయ్యకండి. మారదు.. రాధకి బంగారు భవిష్యత్తు వుంది. తెలిసి నేను ఆమెను నట్టేట ముంచలేను."

"నీ అర్థంలేని త్యాగంతో అవతల రాధ గొంతు కోస్తున్నావ్.. ఇది నీకు తెలుసా?"

"మాస్టారూ... నా వయస్సు చిన్నదే కావచ్చు. కాని జీవితమంటే ఏమిటో నాకు తెలుసు. బ్రతుకంటే ఏమిటో నాకు తెలుసు. రాధ సంగతి నాకు బాగా తెలుసు. నేను రాధను చేసుకోలేను... నన్ను మన్నించమనండి.."

"నువ్వు ఫూల్‌వి.."

"అవును..! ఇంకా తిట్టండి. రాధ చేత కూడా తిట్టించండి.. అంతేకాని చెయ్యలేని పనికి నన్ను ప్రోత్సాహించకండి..."

అక్కడనించి విసురుగా వెళ్ళిపోయాడు రాజా.

రుమాలు ముక్కు దగ్గరుంచుకుని వెక్కుతున్న రాధ అతనికి కనిపించనే లేదు.

రాజా వెళ్ళడంవెళ్ళడం సరాసరి ఒక సినిమా హాలుకు వెళ్ళాడు. సగం ఆట అప్పటికే అయిపోయింది. అయినాసరే టిక్కెట్టు కొనుక్కొని లోపలికి వెళ్ళి కూర్చున్నాడు.

తెర మీద నిండుగా రాధ బొమ్మ, సచ్చిదానందం కామెంటరీ వినిపించింది.

విసుగ్గా బయటకి వచ్చేసాడు. పార్కుకి వెళ్ళాడు. అక్కడ బోలెంత మంది రాధలు, సచ్చిదానందాలు కనిపించారు.

అక్కడనించి తిన్నగా రూమ్‌కి వచ్చేసి కూర్చొని అదేపనిగా సిగరెట్లు పట్టడం మొదలెట్టాడు.

బాగా చీకటి పడింది.

మేఘాలు దట్టంగా అలుముకున్న మూలాన ఉన్న వెన్నెల కూడా అడవి పాలయ్యింది.

బయట ఎవరో పిలిచిన చప్పుడైంది.

రాజు లేవలేకపోయాడు.

ఆలోచనల్తో అతను పతమతమై పోయి ఒంట్లో సత్తువని కోల్పోయాడు. లంకణాలు చేస్తున్నంతటి నీరసపడి పోయాడు.

అంతలో గదిలోకి ఎవరో దూకుడుగా ప్రవేశించారు.

లైటు వేశారు.

ఒక్కసారిగా వెలుగుని చూళ్ళేక కళ్ళు మూసుకుని, నెమ్మదిగా చేతులు తప్పించి చూశాడు.

ఎదురుగా రాధ!

దివ్యసుందరిలా ప్రత్యక్షమయింది. చేతుల్లో ఒక పెట్టె కూడా వుంది.

"మాస్టారూ.. వెంటనే మనం ఈ ప్రదేశం విడిచి వెళ్ళిపోదాం.."

'తళ, తళ', మని మెరుపులు మెరిశాయి. ఉరుమురిమింది. ఎక్కడో పిడుగు పడ్డ భయంకర ధ్వని!

రాజు నిశ్చేష్టుడై ఆమెను చూడసాగాడు.

ఆమె రాజు చెంతగా వచ్చి గట్టిగా కావలించుకుంది.

"పదండి మాస్టారూ ఎక్కడికైనా వెళ్ళిపోదాం. ఈ మనుషులకి దూరంగా పోయి హాయిగా వుందాం.."

ఆమెని విదిలించుకున్నాడు.

"రాధా.. ఏమిటింత ధైర్యం..? ఇంతటి దారుణమైన నిశ్చయానికి ఎలా రాగల్గావు?"

"అవును, వచ్చాను, రావాలనే ఇంత దృఢ సంకల్పానికి వచ్చాను. మాస్టారూ.. మీరు లేకుండా నేను బ్రతుకలేను.. నన్ను కాదనకండి.."

అతని పాదాల వద్ద వాలిపోయింది. రాజా చలించిపోయాడు.

కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

"రాధా.. నువ్వు చాలా చిన్నపిల్లలా వ్యవహరిస్తున్నావు.. బొత్తిగా బ్రతుకంటే ఏమిటో నీకు తెలియదు.. ఇంత వెర్రిమొర్రిగా ప్రవర్తిస్తావని ఎప్పుడూ అనుకోలేదు.."

"తెలుసు.. బ్రతుకంటే నాకు తెలుసు..అందుకే ఇదిగో చూడండి.." అంటూ పెట్టె తెరిచింది.

బంగారం...! నోట్లకట్టలు...!!

"ఇవి దొంగతనం చెయ్యలేదు.. నాది..నాస్వంతం. పీటితో మనం ఎక్కడున్నా, ఎలాగైనా బ్రతకొచ్చు.."

రాజు పేలవంగా నవ్వాడు..

"బ్రతుకంటే.. డబ్బుతో కొనుక్కుంటే వస్తుందా రాధా...? ప్రేమ ఇచ్చి పుచ్చుకోవడానికా అంతే..!"

"టైములేదు.. మీరిలా నీతులు చెప్తూ కూర్చుని కాలయాపన చెయ్యకండి.."

"రాధా.. నీకు ఆవేశం ఎక్కువ.. నువ్వు చెప్పినట్టు నేను చెయ్యలేను.. వెళ్ళు. వెంటనే ఇంటికి వెళ్ళిపో.."

"వెళ్ళను. నేను యింటికి వెళ్ళడానికి రాలేదు.."

"నువ్వు చెప్పినట్టు నేను చెయ్యడానికి సిద్ధంగా లేను..."

"అంతేనా..?"

"అంతే..!!"

మరుక్షణంలో రాజా చెంపలు వాచిపోయాయి. రాధ ఏడుస్తూ సరుగెత్తి వెళ్ళిపోయింది పెట్టెతో

వహో.

రాజు కొయ్యబారి పోయి అలానే నిలబడిపోయాడు ఎంత సేపు నిలబడ్డాడో అతనికే తెలియదు.

"రాజా.. ఏమిటా చూపు..? నన్ను గుర్తించ లేనంతగా మారిపోయావేమిటి?"

అన్నాడు. చాలాసేపయి వచ్చి రాజును పరిశీలించి చూస్తున్న సచ్చిదానందం.

రాజు ఉలిక్కిపడ్డాడు.

"ఇప్పుడే రాధ వచ్చి వెళ్లింది.." అన్నాడు దవడలు సవరించుకొంటూ.

"ఏం జరిగిందో చూశావా..?" అన్నాడు సచ్చిదానందం కూర్చుంటూ.

"తెలుసు..?"

"ఏమిటి తెలుసు? నువ్వింత మూర్ఖంగా ప్రవర్తిస్తుంటే ఎలా చెప్పు..?"

రాజా మాట్లాడ్లేదు.

"ఒక జ్యోతిష్కుడు పనికట్టుకుని రాధ ఇంటికి వెళ్లి రాధ గురించి జోస్యం చెబుతున్నట్లుగా మీ రహస్యమంతా వాళ్లింట్లో చెప్పాడుట. వాళ్ల నాన్న నీ మీద కారాలు, మిరియాలు నూరుతున్నాడు."

"నా గురించి రహస్యమేమీ లేదే?"

"అదేనయ్యా బాబూ.. రాధా నువ్వు ప్రేమించుకున్న విషయం.."

"రాధను నేను ప్రేమించానా?"

"నీకేదో పిచ్చి పట్టినట్లుంది. నువ్వు రాధా ప్రేమించుకుంటున్నారని, కొద్దిరోజుల్లో వూరు విడిచి వెళ్లిపోతారని కూడా జ్యోతిష్కుడు వాళ్లింట్లో చెప్పాడుట.."

"దానికి నేనేం చెయ్యగలను?"

"నువ్వేం చెయ్యొద్దు.. చెప్పేది విను...ఇదంతా ఎవరు చేశారనుకుంటున్నావ్.. ఆ సుబ్బరామయ్య చేసిన పని.."

"అయితే అయి వుండొచ్చు.."

"నీకేం ఆశ్చర్యం కలగడం లేదూ..? ఈ విషయం విన్నేమి కలవర పెట్టడం లేదూ..?"

"పెట్టొచ్చు.. కాని, నాకు ఇలాంటి చిన్న, చిన్న బాధల్తో నిరుత్సాహం కల్గడంలేదు...అన్నింటికీ అతీతుణ్ణయి పోతున్నాను.."

"నీ వేదాంతం కట్టిపెట్టు..తర్వాత వింటాను.. ఈ సుబ్బరామయ్య ఇలా ఎందుకు చేయిస్తున్నాడో అర్థం కాకుండా వుంది.."

"నాకు అర్థమయింది.."

"ఎలా..?"

"ముందు మీరు చెప్పండి.. రాధ నన్ను మన స్ఫూర్తిగా ప్రేమిస్తోందంటారా?"

"ఏడ్చినటు గా వుంది.. ఈ ప్రశ్నకి లక్షసార్లు సమాధానం చెప్పాను.."

"అక్కడే పొరబడ్డారు. రాధ నన్ను మనస్ఫూర్తిగా ప్రేమించలేదు మాస్టారూ.. డబుల్ గేమ్ ప్లే చేసింది.. ఆమె—శేఖరం సంగతి నాకు తెలుసు.. బాగా తెలుసు."

"ఎవరూ? శేఖరమా..? సుబ్బరామయ్య కొడుకు...!

"అవును.."

"ఎంత దారుణం?"

వర్షం చినుకులు ప్రారంభమయ్యాయి. సచ్చిదానందానికి ఏదో ఆలోచన తట్టింది. వర్షాన్ని కూడా లెక్క చెయ్యకుండా బయటికి పరుగెత్తాడు.

అతన్ని చూసి నవ్వుకున్నాడు రాజా.

దృఢనిశ్చయంతో గది తలుపులు గట్టిగా మూసాడు.

భయంకరమైన ఉరుములతో, కుండపోత లాంటి వర్షం పడుతుండగా తెల్లారింది.

రాధ, శేఖరం లేచిపోయారనే వార్త వి రాజుకు చెప్పాలని తడిచి ముద్దై వచ్చాడు సచ్చిదానందం.

కాని, అక్కడి సంఘటన అతన్ని నిలువునా దహించి వేసింది.

గుండె ఒక్కసారిగా ఆగిపోయింది. భూప్రళయం సంభవించినంతటి గందరగోళం చెలరేగింది అతని మనస్సులో.

*　　　*　　　*

ప్రార్థన సమావేశంలో

రాజాని గురించి మాట్లాడాలని లేచాడు సచ్చిదానందం...

నోరు విప్పేసరికి దుఃఖం ఆగిందికాదు. కండువాతో ముఖం కప్పుకుని భోరున ఏడ్చేశాడు.

"నేను చచ్చిపోవాలనుకున్నాను.. మీ సానుభూతి పొందాలనుకున్నాను.. రాజా దారుణంగా చచ్చిపోయాడు.. ఇలా జరిగి వుండకూడదు.. రాజా వచ్చిపోయాడు.. అతను పోయేవాడు కాదు. ఇలా జరిగి వుండకూడదు.."

భోరున ఏడుస్తూ ఆపి వేసిన సచ్చిదానందం మాటలు ఏ ఒక్కరికీ అర్థం కాలేదు!!

(అయిపోయింది) ●


పిల్లి మార్కు
పాన్ మసాలా పౌడర్

పక్క తిమలపాకులతో, ఇది ఒక చిటికెడు వేసుకుంటే ఏలకులు, లవంగాలు వగైరా ఏవీ అవసర ముండదు. అన్ని సుగంధ పదార్థములు దీనిలోనే ఉన్నవి. మీ తాంబూలము నకు సువాసన, రుచి ఇచ్చును.

సాంపిలు వివరములకు వ్రాయండి:




కృష్ణాపుష్కరం ఎగ్జిబిషన్ బహుమతులు :

* బుష్ బెంజో ట్రాన్సిస్టరు
* స్టెయిన్‌లెస్ స్టీల్ టిఫిన్ కారియర్
* స్టీల్ ఫోల్డింగు కుర్చీ

ఇంకా ఎన్నో బహుమతులు

విజయవాడ కృష్ణా పుష్కరం ఎగ్జిబిషన్ స్టాల్ నెం. 161-B కి తప్పక దయచేసి, బహుమతి కూపనులను పొంది, పై బహుమతులను గెల్చుకొనండి.

అరోమాటిక్ కెమికల్ అండ్ ఆయిల్ కంపెని.
7A, సింగన్న నాయిక్ వీధి, మద్రాసు-1.

P. B. నెం. 1267　　ఫోన్ : 22099

SWASTIK